# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంసీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

ఎస్సి ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండా రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో చిలుక తిరుపతయ్య గౌడ్ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందడం జరిగింది. చికిత్స పొందిన బిల్లులని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎస్సి ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు ఆద్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 60000/- రూపాయల చెక్కును లబ్ధిదారుడు తిరుపతయ్య గౌడ్ కు అందజేశారు ఇసందదర్భంగా లబ్దిదారుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ కమిటీ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్, వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, సెల్ అధ్యక్షుడు గుమ్మకొండ మహేందర్,



సీనియర్ నాయకులు ఎముక రవి, నాప మల్లయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి,నాయకులు తాడేం మల్లయ్య,పెరుమాళ్ళ శ్రీశైలం,మొక్తాల యాదయ్య, నాప కోటయ్య, కొమ్మగోని జంగయ్య గౌడ్, చిక్కొండ వెంకటయ్య, బీరయ్య, చిలుక దేవేందర్, దార జంగయ్య ,గుమ్మకొండ క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా::**వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ క్యాబినెట్ ఆమోదించడం పట్ల శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా 42 శాతం రిజర్వేషన్ క్యాబినెట్ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే. మేఘా రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్. శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు. రాజేంద్ర ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్. బి. కృష్ణ, పాకనాటి కృష్ణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్. పరుశురాం,చిన్ని కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు పోతరపల్లి కృష్ణయ్య మెంట బీరప్ప, తుప్పల రాములు,మెంట వెంకటయ్య, మెంట మల్లేష్, శ్రీనివాసులు,నాగేంద్రం మొకురాల పరుషరాములు, బాలస్వామి, జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజల చేతుల్లోనే మార్పు

గంగవరం రామకృష్ణారెడ్డి (సామాజికవేత్త)

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది. అయితేనేను తరచుగా రాష్ట్రం లేదా దేశ స్థాయిలో జరిగే ఎన్నికలకే అధిక ప్రాధాన్యతను ఇస్తాను, కానీ స్థానిక సంస్థల ఎన్నికలే ప్రజలకు అత్యంత సమీపమైన పరిపాలన వ్యవస్థ అని నేను భావిస్తాను. మన వనపర్తిజిల్లా గ్రామీణంలో, పట్టణంలో మంచినీరు, రోడ్లు, స్ట్రీట్ లైటింగ్, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాలు ఎవరి చేతుల్లో ఉంటాయంటే మన స్థానిక ప్రతినిధుల చేతుల్లోనే ఉంటాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలి. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగాఉండాలి ఒక ఓటు మార్పును తేగలదు. ఓటు వేయడం మన బాధ్యతగా భావించాలి. అర్హత కలిగిన, సేవాభావం గల అభ్యర్థులను గుర్తించడం కుల, మత, వర్గాల కంటే సమర్థత, నిజాయితీ, ప్రజలపై శ్రద్ధను ఉన్న అభ్యర్థిని మనం నాయకుడిగా ఎన్నుకోవాలి. అతని తరఫున ప్రచారంలో భాగస్వామ్యం కావడం. మంచి అభ్యర్థులను సూచించడం, ఇతరులకు అవగాహన కల్పించడం మన బాధ్యత. వాటర్, డ్రెయిన్ రోడ్ సానిటేషన్ వంటి సమస్యలను ప్రశ్నించడం ఎన్నుకున్న ప్రతినిధిని ప్రశ్నించగల ధైర్యం మనలో ఉండాలి. నేను ఒక సామాజికవేత్తగా మీ నుంచి ఏమీ ఆశించకుండా పిలుపు ఇస్తున్నాను ప్రాథమిక స్థాయి నుండి మన స్థానిక సంస్థలనుపటిష్టపరుచుకుందాం మన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా మన వనపర్తి జిల్లాలోప్రతి గ్రామస్థులరా పట్టణస్థులరా... మీరు నాయకత్వ కొరకుకు, అభివృద్ధికి స్వయం



నాయకులై ముందుకు రావాలి. మీ ప్రాంత అభివృద్ధి కోసం మీరు ఓటు వేయండి. మంచి వ్యక్తులను ముందుకు తీసుకురావడంలో భాగస్వాములు కావాలి. పార్టీ కన్నా వ్యక్తి నైతికత, సామర్థ్యం కీలకం అనే అంశాలను మరవకండి. అవినీతి కి వ్యతిరేకంగా నిలబడండి. మీ భవిష్యత్, మీ చేతుల్లోనే ఉంది. కానీ మీరు ఆదమరిచారో మీ భవిష్యత్తు ఐదు సంవత్సరాలు ఆ నాయకుల చేతిలోకి వెళ్లిపోతుంది. ఈసారి అయినాఎన్నికల్లో... మార్పు మనతో మొదలు కావాలి, అని ఆశిస్తున్నాను.

## బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కమాన్ పూర్ బిజెపి మండల అధ్యక్షులు కోయడ సతీష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. అలాగే కమాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సిబ్బందికి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బండి సంజయ్ అన్న పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అలాగే భారతీయ జనతా పార్టీలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు.



## ఆసుపత్రి భవనానికి... మంత్రికి వినతి..




**అగ్నిధారన్యూస్ వెల్దండ** వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పక్కా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు వెల్దండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ వినతిపత్రం అందజేశారు.. శుక్రవారం వెల్దండలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ఆయన కలిసి వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత భవనంలో కొత్తగా నిర్మించిన ఆసుపత్రి భవనం నిధులు లేక అసంపూర్తి దశలో నిలిచిపోయిందని... నిర్మాణ పూర్తికి అవసరమగు 55 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయాలని ఆయన విన్నవించారు.. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు, త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.. మంత్రితోపాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కూడా ఉన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల తో శంకుస్థాపన చేయడానికి చేసిన రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల తో శంకుస్థాపన చేయడానికి చేసిన రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాసరెడ్డి

## చారి ట్రబుల్ ట్రస్ట్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి చేయూత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని తాళ్లగుట్ట తండా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 20వేల రూపాయలు ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించడం జరిగింది. ఆయనతో పాటు శ్రీనివాస్ రెడ్డి 10 000 వేల రూపాయలు ప్రహరీ గోడ నిర్మాణానికి సహకారం వుంటుంది అన్నారు. ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పాండు నాయక్, రతన్ నాయక్, మాజీ వార్డు సభ్యులు రఘు నాయక్,గోపాల్ నాయక్, హార్య నాయక్, తార్య నాయక్,కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

